# బలిపీఠము



శ్రీ.డి. వెంకటేశ్వర్లు

●

ఎవరో ఒకాయన, తన ప్రక్కనున్న చుట్టాలను చూసి, ఆనాడు, 'బీబీ' కి ఓ అర్ధణాకాసు యిచ్చాడు! దీవన పొందాడు. అర్ధణా పుచ్చుకుని, పిల్లాడిని చంకలో నిడుకుని, పరుగెత్తుతూంది—బీబీ ఇంతలో, బీబీ లాంటి అనాథ ఒకటి 'ఏఁబీబీ! ఏదీ అణా? ఇవ్వాళన్నావ్; రేపన్నావ్. వారం రోజులయింది...' బెదుర్తు 'బాబూ! నోట్లో పెట్టుకో! దానికి చూపకు..., అని ఆ అర్ధణా పిల్లాడి నోట్లో పెట్టి, "అయ్యా! రేపు తప్పక ఇస్తాను. ఇంత వరకూ ఓ కానిడబ్బుకూడా దొరకలేదు. మనసులో ఏమీ అనుకోకు, తప్పక యిస్తా..." అంటూ, ఆ రెండు వట్టిచేతులు చూపి, మెల్లిగా నడుస్తుంది—బీబీ.

పిల్లాడు, మళ్లా ఆకలేఅని ఏడ్పు సాగించాడు. ఇప్పుడు ఆమెకో పెద్దసమస్య ఏర్పడింది. అర్ధణాతో మజ్జిగ కొని త్రాగితే, ఇద్దరి కడుపులూ నిండుతయి, లేక, పిల్లాడికి మిఠాయికొంటే, వాడు ఏడ్పుమానుతాడు. 'బాబూ! మజ్జిగ త్రాగుతావా?' అని ఆ పిల్లాడిని అడిగింది. వాడు, 'మిఠాయి' అని కొంచెం కూనిరాగం ప్రారంభించాడు. పిల్లాడికి మిఠాయికొని తనూ దాంట్లో కొంచెం తీసికొంటూంటే, బాగా ఆకలేస్తుందని, 'మైకూ, భూక్ లగ్ తా హైఁ మా!' అని చెప్పాడు. కాని, కొంచెం పెట్టాడు—మనచిన్న పిల్లలుగాని, మామూలుగా ఎదన్నా తినేది పెట్టేంతా!

'ఇంకా కాస్త!'

'ఆఁ! లేదు,' అంటూ, ఆ మిఠాయినంతటినీ, ఒక్కసారే నోట్లోవేసుకుని, 'నీళ్ళు—' అని అడిగాడు, ప్రక్కనున్న పంపులోని నీళ్లుకాసిన్ని త్రాగించి, తానూ త్రాగి, మెల్లిగానడుస్తోంది—శక్తిలేని నడక!

'దేఖాకర్ భగవాన్ గరీబోంక తమాషా...' అంటూ, వీధి నేపోయే సినిమా అడ్వర్ టైజ్ మెంట్ కారులోనుంచి పాట వినబడుదోంది.

'మాయుక్కతమాషా ధనికుల కెలా తెల్సింది!' అనుకుంది. !కాని, దయనుచూపే. దాతలెవరూ?' అనుకుంటూ, అలానే నడుస్తోంది.

పళ్ళమార్కెట్ వద్ద యాభై మంది ముష్టివాళ్లు జేరారు. ఓ మాదిరిగా కుళ్ళినపండు, కొట్టులోని వాడిచేతిలోంచి జారిపట్టం ఆలస్యం, 'గంయ్ గంయ్' లాడ్తూ, ఒకళ్ళని ఒకళ్ళు కొట్టుకుంటూ, తన్నుకుంటూ, త్రోసుకుంటూ, ఆ పండు మీదకి ఎగపడేవాళ్ళు, కాని, ఏ ద్రాక్షపండు లాంటిదో రోడ్డుమీదకు వస్తే, చాలా జాలివేస్తుంది—నిజానిక్కి.

అన్నదాన సమాజం అన్నపేరేగాని, దాని తరఫునవచ్చేచందాలూ, ధర్మాలనూ. సరిగా లెక్కకు తెచ్చే సమాజాధిపతులెవరున్నారు. బాబూ? బీబీ అక్కడికెళ్ళి 'ఓ ముద్ద!' అంటే. 'రోజూకెన్ని సార్లేఁటి వడ్డన? ఇక్కడెవరూ పోసుక్కూర్చోలే...' అని అంటాడు. ఇలావుంది బీబీ పరిస్థితి అన్నదాన సమాజంవద్ద.

ఆ రోజు గడచిపోయింది.

మళ్ళీ, తెల్లారింది: కాఫీహోటల్ వద్దకు వెళ్లి చేయిచాపి, కుర్రాడిని ఆ మెట్లక్రిందుగా: కూచోపెట్టి, తను నిలబడింది, అంతతిని మిగిలిన అర్ధణా మొత్తపు చిన్న చిల్లరలో మనిషికో కాని చొప్పున ముష్టివాళ్ళకు ధర్మం చేశాడు కాదా సాహుకారు!

ఓ సాహుకారుకు ఒక ఉద్దేశం: 'ఇలాఁటి వాళ్ళని జైలులోగాని పెడితే, బాగుణ్ణు' అని. కాని కష్టపడి, డబ్బు సంపాదించు కుందామనుకున్నా, శక్తిలేని స్త్రీలను జైలులో పెడితే, ప్రయోజనం?

బీబీ అక్కడినుండి కదిలింది...

ఆలానే, ఓనాడుపస్తూ, ఓనాడు అర్ధాకలితోనూ కాలం గడిపేవారా తల్లిబిడ్డలు కాని, యిహ నిలువలేక పోయారు. పిల్లాడు, 'భూక్ లగ్ తా హైమాఁ!' తల్లికి వినుకెత్తి వీపుమీద, ఒక్క చరుపు చరిచి, 'మై, క్యాకరూ?' అంది. పిల్లాడు ఘోరున ఏడుస్తున్నాడు. అలానే నిద్ర పోయాడు శోషవచ్చి.

పాపం, తల్లికే జాలివేసింది చెక్కిళ్ళు ఒక్కసారి ముద్దిడుకుని, అలానే వాణ్ణి భుజంమీద పడుకోబెట్టి, నడుస్తోంది. చాలాదూరం నడిచింది పిల్లాడు లేవలేదు.

తనలాటి అనాథ యొకటి, ఉరి తీసుకుంది. శాశ్వతంగా, ఆకలివేయకుండా, దీర్ఘనిద్రపోతూంది. బీబీకి, ఆమె మార్గదర్శకురాలిగా అగుపించింది. కాని తన పాపాయి ఏమౌతాడు? అవును: ఆ ఆకలితో అలాగ వీధీ వీధీ తిరిగేకన్న, ఒక్క క్షణం గాని, ముక్కు మూసుకుంటే?...పిల్లాడిని పరుండబెట్టింది ఇంకా, నిద్రపోతున్నాడనే! ఆత్మహత్య చేసుకున్న స్త్రీ మెడమీది ఉచ్చును వదలు చేసింది. ధఢామని క్రిందకు పడిందాశవం. 'అబ్బ! ఎంత సాహసవంతురాలీమె!' అనుకుంది.

ఇంక తనవంతు. తను చనిపోయిన తర్వాత తనను తప్పించేదుకు ఆవుచ్చునుండి—ఎంతమందో! పిల్లాడిని చూసింది, 'బాబూ!...' ఒక్కసారిగా ఏడిచింది. 'నేనూ వస్తున్నా' అంటూ ఆ ఉచ్చును తన మెడకు తగిలించుకుంది.

"ఆఁ!..." అంటూ, ఒక్కసారి గిల గిల తన్నుకుంది......

ఆమెనుకూడా, ఆవుచ్చునుంచి తప్పించి ఆత్మహత్య చేసుకునేందుకు ఎంతమంది బలిపీఠం దగ్గరకు వస్తారో సంఘపెద్దల వద్ద, ఈ స్వార్థ సంఘటంలో ఎన్ని బీద ప్రాణాలు ఆత్మ శాంతిలేక అశువులు వీడుతున్నారో ఎవరికెఱుక!......

[ఈ కథాభాగములోని ముఖ్యవిషయం ఇటీవల మిసెస్ కృష్ణహతీసింగ్ రచించిన, "షాడోస్ ఆన్ దివాల్" లోని రామ్‌ఖలి కథాంశమునకు అనురూపముగా వ్రాయబడినది. మిగతా కథా స్వలిఖితము మాత్రమే. ...రచయిత]


# అజంతా చిత్రాలు!



ఆనాడు యేనాడో వ్రాసిన అజంతా చిత్రాలలోని స్త్రీలు అందగత్తెలు. ఆ అందచందాలు ఆకళా కోమలత్వాలు యీనాటి మహిళా మండలిలో అరుదు. మాతృత్వానికి అర్హత నిచ్చే పరిపూర్ణారోగ్యం ఈనాటి స్త్రీలలో లోపించింది. విడువకుండా "అరుణ" వాడితే ప్రత్యేకంగా స్త్రీలకు యేర్పడే గర్భ సంబంధమయిన రుగ్మతలు అన్నీ తప్పకుండా అంతరిస్తవి. పరిపూర్ణారోగ్యం లభ్యమౌతుంది.

అరుణ

ఋతు సంబంధ దోషాలను అద్భుతంగా నివారించి, ప్రతి స్త్రీకి మాతృత్వ గౌరవాన్ని కలిగించగల ఉత్తమ రసాయనం.

(అన్ని మందుల షాపులలోనూ దొరకును)

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్,
79, గోపతి నారాయణచెట్టి రోడ్,
త్యాగరాయనగర్, మద్రాసు.